## కారును ఢీకొన్న హైవే పెట్రోలింగ్ జీప్

జనగామ చౌరస్తా, నవంబర్ 14 : జనగామ పట్టణం ఆర్టీసీ చౌరస్తాలో మంగళవారం తెల్లవారుజామున సిద్దిపేట రోడ్డు వైపు నుంచి సూర్యాపేట దారిలో వెళ్తున్న కారును హనుమకొండ నుంచి హైదరాబాద్ మార్గంలో వెళ్తున్న నేషనల్ హైవే పెట్రోలింగ్ జీప్ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న రఘునాథపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ కమల్‌హాసన్‌కు గాయాలైనట్లు అర్బన్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్ తెలిపారు. సీసీ కెమెరాలో నమోదైన దృశ్యాల ఆధారంగా అతివేగంగా నేషనల్ హైవే పెట్రోలింగ్ వాహనం నడుపుతూ ప్రమాదానికి కారణమైన జీప్ డ్రైవర్ యాకుబ్‌పై స్థానిక ఎస్సై సృజన్ కుమార్ కేసు నమోదు చేశారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాస్ పేర్కొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతుకు తీవ్ర గాయాలు

బచ్చన్నపేట, నవంబర్ 14 : విద్యుత్ షాక్‌తో రైతుకు తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం మండలంలోని ఆలీంపూర్‌లో చోటు చేసుకుంది. స్థానికుతులు తెలిపిన వివరాల ప్రకారం.. రైతు గుండని జంపయ్య మంగళవారం వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా పొలంలో షాట్‌సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగాయి. వాటిని ఆర్పేందుకు జంపయ్య యత్నించగా తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు బాధితుడిని జనగామలోని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు వైద్యులు పంపారు. సంఘటనా స్థలాన్ని ఎంపీటీసీ మసూద్ సందర్శించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ఘటన జరిగిందని రైతులు ఆరోపిస్తున్నారు. బాధితుడు జంపయ్యను సర్పంచ్ నరెడ్ల బాల్‌రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED

jobs Apply Now!

★Wanted Teachers to Teach Primary Social and 1 to 7, English. Cont: KIWI PUBLIC SCHOOL, Kareemabad. Cell: 9849795066.
NTW-00

★Need an Accountant (1-2 years Experience) and Pharmacist (0-2years) for reputed Hospital in Hanamkonda. Cont: 7337222096.
NTW-00

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

వెంటనే కావలెను

★హోమ్ కేర్ ప్రోడక్ట్ (Home Care Products) మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ యువకులు కావలెను. సంప్రదించండి సెల్: 8341679680.
NTW-315346

CHANGE OF NAME

★I, VINOD KUMAR REDDY ALLAM (Old Name), R/o. H.No. 1-1-218/A/1, Prashanth Nagar, Waddepally, Hanamkonda Mandal, Hanumakonda Dist.-506004, Hereby I declare that, I have changed My Name to ALLAM VINOD REDDY (New Name).
NTW-317

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777618
9182777213

WARANAGAL
9182777556
9182777557
9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

# రేవంత్‌రెడ్డి, ఇందిర తోడు దొంగలు

- అవినీతి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలి
- బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం



సమావేశంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి, వేదికపై ఎమ్మెల్యే రాజయ్య, జడ్పీ చైర్మన్ సంపత్‌రెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 14 : కాంగ్రెస్ స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థి సింగపురం ఇందిర, టీ-పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇద్దరూ తోడు దొంగలని, వారి మాటలు నమ్మితే ప్రజలు కష్టాలు కొనితెచ్చుకున్నట్లేనని బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం స్థానిక ఈఆర్ఎల్ గార్డెన్‌లో జఫర్‌గఢ్ మండల పార్టీ అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి అధ్యక్షత బీఆర్ఎస్ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ తన 30 ఏళ్ల రాజకీయ జీవితంలో తనపై పోలీస్ కేసు లేదని, కానీ కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న ఇందిరపై రఘునాథపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందన్నారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో కేసు నడుస్తున్నదని తెలిపారు. పోలీసు కేసు విషయం ఆమె నామినేషన్‌తో జతపరిచిన అఫిడవిట్ ద్వారా తెలిసిందన్నారు. రఘునాథపల్లి మండలంలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో భాగంగా ఓ వ్యక్తి వద్ద రూ.4 కోట్ల 20 లక్షలు తీసుకుని భూమి ఇవ్వకపోవడంతో ఆమెపై కేసు నమోదు చేశారన్నారు. ఇలాంటి వ్యక్తి గెలిస్తే ప్రజలను మోసం చేయరనే నమ్మకం ఏమిటని, ఇలాంటి కేసులు ఆమెపై చాలా ఉన్నాయని శ్రీహరి వివరించారు. టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నోటుకు ఓటు కేసులో జైలు శిక్ష అనుభవించి వచ్చాడని, ఇలాంటి పోలీస్ కేసులు ఉన్న గజ దొంగలు నేడు తనను విమర్శించడం సిగ్గు చేటన్నారు.

**ఇందిరకు ధైర్యం ఉంటే నా సవాల్ స్వీకరించాలి ..**

ఎన్నికలప్పుడే నియోజకవర్గ ప్రజలు, దళిత బిడ్డలు గుర్తుకు వచ్చే సింగపురం ఇందిర గత ఎన్నికలప్పుడు రాజయ్య చేతిలో చిత్తుగా ఓడిపోయి మళ్లీ ఈ నియోజకవర్గ ప్రజలకు తన మొహం చూపించలేదని కడియం శ్రీహరి అన్నారు. ఏ ఒక్క కుటుంబాన్ని ఆమె ఆదుకోలేదని, ఎన్నికలు రాగానే నా దళితులు , ఆత్మగౌరవం అంటూ మోసం చేయాలని చూస్తున్నదని విమర్శించారు. నిజంగా ఆమెకు దళిత బిడ్డలపై ప్రేమ ఉంటే ఆమె కుటుంబం ఆస్తులను ఈ నియోజకవర్గ దళిత బిడ్డలకు రాసి ఇవ్వాలని, ఆమె రాసి ఇచ్చిన మరు క్షణమే తన ఆస్తులను కూడా రాసిఇస్తానని, ధైర్యం ఉంటే తన సవాల్‌ను స్వీకరించాలని కడియం అన్నారు. కడియం ఫౌండేషన్ ద్వారా నిరుపేద విద్యార్థులను ఎంబీబీఎస్, ఇంజినీరింగ్ వంటి కోర్సుల్లో చదివిస్తున్నానని, తాను మంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వం ద్వారా భూములు కొనుగోలు చేసి నిరుపేదలు ఇళ్లు నిర్మించుకునేందుకు ఇచ్చానని గుర్తు చేశారు. నియోజకవర్గంలో దళితులు ఎక్కువ ఉన్నారని, వారు విద్యకు దూరం కాకూడదనే లక్ష్యంతో గురుకులాలకు తీసుకవచ్చానన్నారు. స్థానికురాలినని చెప్పుకుంటున్న ఇందిర ఎంతమందికి సాయం చేసింది, ఎంత మందిని ఆదుకుంది, ఎంత మందిని చదివిస్తుందో చెప్పాలని కడియం డిమాండ్ చేశారు. ఈ నెల 20న స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను చూసి కాంగ్రెస్ నాయకులు మూటముల్లె సర్దుకుని పోతారని అన్నారు. బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించి మూడోసారి సీఎంగా కేసీఆర్ అయ్యేలా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. బహిరంగసభను విజయవంతం చేసేందుకు ఈ నెల 15 నుంచి 17 వరకు క్లస్టర్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు గడప గడపకూ వెళ్లి సీఎం కేసీఆర్ అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. 17 నుంచి 19 వరకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించి కాంగ్రెస్ నేతల మాయ మాటలను వివరించాలని సూచించారు.

**బీఆర్ఎస్ బలం, బలగం చూపించాలి : ఎమ్మెల్యే రాజయ్య.**

ఈ నెల 20న జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయడంతోపాటు ఈ నెల 30న జరిగే ఎన్నికల్లోని కడియం శ్రీహరి భారీ మెజార్టీతో గెలిపిచేలా బీఆర్ఎస్ శ్రేణులు కృషి చేయాలని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య కోరారు. అత్యధిక మెజార్టీ అందించి ప్రతిపక్షాలు బెదిరిపోయేలా కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలోని 209 పోలింగ్ బూత్‌ల నుంచి 200 మంది చొప్పున సీఎం కేసీఆర్ బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్, ఎంపీపీ రడపాక సుదర్శన్, సొసైటీ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, మాజీ మార్కెట్ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, జిల్లా నాయకుడు రాజేశ్ నాయక్, సర్పంచ్‌లు తాటికొండ సురేశ్‌కుమార్, గాదెపాక అయోధ్య, నీరజారెడ్డి, ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అన్నెపు అశోక్, రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ కడారి శంకర్, వైస్ ఎంపీపీ కడారి కనకయ్య, జిల్లా నాయకుడు ఇల్లందుల శ్రీనివాస్, బాబు, వెంకట్, కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు ఎల్మకంటి నాగరాజు, కడియం యువసేన అధ్యక్షులు యాట అశోక్, ఇల్లందుల విజయ్, సంపత్‌రాజ్ పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు అన్ని పార్టీలు సహకరించాలి

**జిల్లా ఎన్నికల అధికారి సీహెచ్ శివలింగయ్య**



సమావేశంలో మాట్లాడుతున్న శివలింగయ్య

జనగామ చౌరస్తా, నవంబర్ 14 : జిల్లాలోని జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి సీహెచ్ శివలింగయ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ఎన్నికల వ్యయ, సాధారణ పరిశీలకులు కే రాజమణి ఐఏఎస్, రవిశ్‌గుప్తా, గన్నత్ ఝా, తులేశ్వర్ ప్రసాద్, పోలీసు అబ్జర్వర్ సుజిత్‌కుమార్, వెస్ట్‌జోన్ డీసీపీ పీ సీతారాం, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకుడు రాజమణి మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు ఎన్నికల వ్యయానికి సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సీ-విజిల్ యాప్ వినియోగించుకోవాలని సూచించారు. ఓటరు స్లిప్పుల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల సాధారణ పరిశీలకుడు రవిశ్ గుప్తా మాట్లాడుతూ ఎన్నికల విధులకు సంబంధించి అన్ని పనులు సజావుగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి శివలింగయ్య మాట్లాడుతూ పోలింగ్‌కు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి అక్రమ నగదు, మద్యం రవాణా లేకుండా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, ఏసీపీలు కే దేవేందర్‌రెడ్డి, రఘుచందర్, శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం, టీడీపీ పార్టీల ప్రతినిధులు రావెల రవి, ఉడుత రవి, విజయ్ భాస్కర్, జోగు ప్రకాశ్, శ్రీధర్, కలెక్టరేట్ ఏవో రవీందర్ పాల్గొన్నారు.

## సింగపురం ఇందిర అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారికి ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఫిర్యాదు**

జనగామ చౌరస్తా, నవంబర్ 14 : కాంగ్రెస్ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కరొల@సింగపురం ఇందిర అభ్యర్థిత్వం రద్దు చేయాలని జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముక్క స్వామి ఎన్నికల అధికారులను కోరారు. ఈ మేరకు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రామ్మూర్తితో పాటు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్యకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఇందిర తన నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన సమయంలో సమర్పించిన అఫిడవిట్‌లో తనకున్న పలు వ్యాపార సంస్థల వివరాలను పూర్తిగా పొందుపర్చలేదని ముక్క స్వామి పేర్కొన్నారు. క్రైస్తవ మిషనరీలకు సంబంధించి వివిధ టీవీ చానెల్స్‌లో మత ప్రచారం చేస్తున్న ఇందిర నామినేషన్‌ను జీవో ఎంఎస్ నంబర్ 1973 ప్రకారం తిరస్కరించాలని జిల్లా ఎన్నికల అధికారిని కోరారు. అవసరమైతే దీనిపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి కూడా ఫిర్యాదు చేస్తామని విలేకరులకు తెలిపారు.

## వంటగ్యాస్ లీకై ముగ్గురికి తీవ్ర గాయాలు

లింగాలఘనపురం, నవంబర్ 14 : వంటగ్యాస్ లీకై ముగ్గురికి తీవ్రగాయాలైన ఘటన మండల కేంద్రంలో మంగళవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కేమిడి చంద్రకళ దీపావళి సందర్భంగా హైదరాబాద్‌లో ఉంటున్న కుమారుడు, కోడలు, కూతురు, అల్లుళ్లను పిలిపించుకుని పండుగ జరుపుకున్నారు. వంటింట్లో దేవుడికి దీపాలు ఏర్పాటు చేశారు. మంగళవారం వంటగ్యాస్ సిలెండర్ రెగ్యులేటర్‌లో లీకేజీ ఏర్పడి మంటలు వెలువడ్డాయి. ఈ ఘటనలో చంద్రకళ చిన్న కూతురు స్వప్న, పెద్ద అల్లుడు యాదగిరి, కోడలు సిద్ధిలక్ష్మికి గాయాలయ్యా యి. పొరుగున ఉన్న రేగు శ్రీనివాస్ గమనించి సిలిండర్‌ను బయటకు తీసుకురావడంతో ప్రమాదం తప్పింది. బాధితులను సర్పంచ్ సాదం విజయమనోహర్, ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, ఉప సర్పంచ్ కేమిడి కవితావెంకటేశ్ పరామర్శించారు.

## రూ. 15 వేల విలువైన మద్యం పట్టివేత

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 14 : అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని సీజ్ చేసినట్లు సీఐ సట్ల రాజు తెలిపారు. తాటికొండలో ఐలోని కిరణ్ ప్రభుత్వ అనుమతి లేకుండా బెల్ట్‌షాపులో మద్యం విక్రయిస్తుండడంతో టాస్క్ ఫోర్స్ బృందం మంగళవారం సాయంత్రం తనిఖీ చేసిందన్నారు. రూ.15,160 విలువైన మద్యాన్ని సీజ్ చేసి, అతడిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, ఎస్సైలు పవన్‌కుమర్, నాగరాజు పాలొన్నారని తెలిపారు.